www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -125 ఆదివారం3 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

**మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు**

**కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు**

**కొల్లాపూర్,ఆగస్టు2ప్రజావినికిడి,**బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. మిగతాది 2లో...

# క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి

## తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ -చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి**

**యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం**

హైదరాబాద్,,**ఆగస్టు2ప్రజావినికిడి,**ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. మిగతాది 2లో...




# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

**42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి**

**కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు**

**ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి**


**కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం**

**ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి**

**ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్**



2లో.



## త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగాభారత్

**భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్.. గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ**

**2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక**

**ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య**

**ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ**

2లో.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

## బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు

**దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి**

**-తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం**

**- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్**

న్యూఢిల్లీ,,**ఆగస్టు2ప్రజావినికిడి,**
మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. మిగతాది 2లో...



2లో.

## గ్రామాలు, వీధులపై కులాల పేర్లు వద్దు

**గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన.. ఎన్‌హెచ్ఆర్‌సీ కీలక ఆదేశాలు**

NATIONAL HUMAN RIGHTS COMMISSION

National Human Rights Commission (NHRC)

2లో.

**దేశవ్యాప్తంగా కులసూచిక పేర్ల తొలగింపుపై ఎన్‌హెచ్ఆర్‌సి దృష్టి**

**అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ**

**అవమానకరమైన పేర్లతో ఉన్న గ్రామాలు, వీధులపై నివేదికకు ఆదేశం**

**రాజ్యాంగ విలువలకు ఈ పేర్లు విరుద్ధమని కమిషన్ స్పష్టీకరణ**

**నాలుగు వారాల్లోగా చర్యల నివేదిక సమర్పించాలని గడువు**

# రైతులకు అండగా 'అన్నదాత సుఖీభవ'

## 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ**

**ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల**

**ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం**

**వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి**

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటన**


**అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి**

**దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం**

**అన్నదాత సుఖీభవ పోర్టల్÷-లో ఫిర్యాదులకు అవకాశం**

**పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు**





ఒంగోలు**ఆగస్టు2ప్రజావినికిడి,**
ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.

మిగతాది 2లో...

## షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే దేశం వేగంగా అభివృద్ధి



**పుష్కలంగా నీరున్నా..నిర్వహణ లేదు**

**అందుకే రాష్ట్రాలమధ్య జల వివాదాలు**

**ఏటా వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి నీరు**

**రూ.5,233 కోట్ల రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**మంగళగిరి వేదికగా పలు కార్యక్రమాలకు గడ్కరీ శ్రీకారం**

అమరావతి**ఆగస్టు2ప్రజావినికిడి,**
మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అందుకే రాష్ట్రాలమధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం అని గడ్కరీ అన్నారు.ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తొలుత సభకు వచ్చిన అందరికీ తెలుగులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నమస్కారం చెప్పారు. మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే
# దేశం వేగంగా అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయన్నారు. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలని అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పుర్, జబల్‌పుర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం అన్నారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లనే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాల న్నారు. నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు- పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. దేశం రోడ్డు నెట్వర్క్ విషయంలో ఏపీలో ఎంతో వర్కు చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారవుతాయన్నారు. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజీనీర్‌ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించు కోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలను ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

## క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు. మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు. చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ ప్నార్టర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

(మొదటి పేజి తరువాయి)

పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.ద

# గ్రామాలు, వీధులపై కులాల పేర్లు వద్దు

### గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన.. ఎన్‌హెచ్‌ఆర్‌సీ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,**ఆగస్టు2ప్రజావినికిడి,**:దేశవ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, వీధులకు ఉన్న కులసూచిక, అవమానకరమైన పేర్ల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ, ఆత్మగౌరవ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.గత నెలలో అందిన ఒక ఫిర్యాదును ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం జూలై 28న పరిశీలించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా కుల వివక్షను ప్రతిబింబించేలా ఊర్ల పేర్లు ఉండటంపై ఫిర్యాదుదారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పేర్లు షెడ్యూల్డ్ కులాల ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని, సామాజిక వివక్షకు కారణమవుతున్నాయని కమిషన్ అభిప్రాయపడింది.ఈ నేపథ్యంలో, మానవ హక్కుల పరిరక్షణ చట్టం-1993లోని సెక్షన్ 12 కింద ఈ విషయాన్ని సుమోటోగా స్వీకరించినట్లు కమిషన్ తెలిపింది. పోస్టల్ విభాగంతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు పంపింది. ఇలాంటి అవమానకరమైన పేర్లను సమీక్షించి, వాటిని మార్చాలని ఫిర్యాదుదారు కోరినట్లు కమిషన్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ సందర్భంగా గతంలోని పలు ప్రభుత్వ ఆదేశాలు, న్యాయస్థానాల తీర్పులను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉటంకించింది. 'హరిజన్', 'గిరిజన్' వంటి పదాలను వాడొద్దని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 1982లోనే ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేసింది. అలాగే, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం-1989 ప్రకారం కులం పేరుతో దూషించడం నేరమని స్పష్టం చేసింది. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పేర్ల మార్పునకు చర్యలు తీసుకున్నాయని తెలిపింది.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

### ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్

హైదరాబాద్,**ఆగస్టు2ప్రజావినికిడి,**

రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల్లో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజి తరువాయి)

లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.

ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.

ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఉఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

--------------

# త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగాభారత్

### భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్.. గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,**ఆగస్టు2ప్రజావినికిడి,**

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# రైతులకు అండగా 'అన్నదాత సుఖీభవ'

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం3 ఆగస్టు 2025

## శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలి..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** రాజకీయ ఒత్తిడి నేపథ్యంలో శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీశైలం కౌండిన్య గౌడ సత్రం అధ్యక్ష్య,కార్యదర్శులు అనురాధ పాండురంగం గౌడ్, గూండ్ల మల్లికార్జున్ లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,కౌండిన్య గౌడ సత్రం యొక్క పాలకమండలి కమిటీ ఉండగా మరలా కొత్త కమిటీ ఏర్పాటు చేస్తానని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.అంతే కాకుండా ప్రెస్ నోట్ రిలీజ్ చేయడంతో దానిపై న్యాయం కోసం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో కేసు వేయడంతో అలాంటి అధికారం దేవస్థానం అధికారులకు లేదని కోర్టు తేల్చి చెప్పిందన్నారు.ఒక కమిటీ ఉండగా కొత్తగా కమిటీని ఏర్పాటు చేయకూడదని, యధావిధిగా నూతనంగా ఎన్నికైన కమిటీ కొనసాగుతుందని ఆర్డర్ ఇవ్వడం జరిగిందని వివరించారు.ప్రభుత్వ శాఖల అధికారులు దుర్వినియోగానికి గురై కౌండిన్య గౌడ సత్రం సమస్యలు తొలగిపోయి, ఆంధ్రప్రదేశ్ గౌరవ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ద్వారా తమకు న్యాయం జరిగిందని స్పష్టం చేశారు.శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంకు వచ్చే భక్తులకు తమ సత్రం ద్వారా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని గౌడ కులస్తులు కౌండిన్య గౌడ సత్రం అభివృద్ధికి సహకరించాలని కోరారు.అధ్యక్ష్య కార్యదర్శులు అనురాధ పాండురంగం గౌడ్, గూండ్ల మల్లికార్జునలపై, సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ చంపుతామని బెదిరించిన ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్,అతన్ని ప్రోత్సహిస్తున్న మాజీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి విజయ కుమార్,బుర్ర సత్యనారాయణలపై తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ కు దోమలగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని సమాశంలో తెలిపారు.

## నాలా సమస్యపై మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేత..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,బాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ పద్మ వెంకట రెడ్డి, అంబర్ పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అంబర్ పెట్ డివిజన్ నాలా సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,అంబర్ పేట్ డివిజన్ లో నాలా సమస్య చాలా తీవ్రంగా ఉందనీ ఎగువన ఉన్నమోహిన్ చెరువు నుండి మూసారాం బాగ్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎస్టిపి వరకు 5 కిలోమీటర్ల పొడవున నాలా విస్తరించి ఉన్నది. అందులో సిపిఎల్ ప్రహరీ గోడకి ఆనుకొని ఉన్న 832 మీటర్ల పొడవు నాలా డీజీపీ వద్ద ఫైల్ పెండింగ్ లో ఉందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాలా ప్రక్షాళన కొరకు ఎమ్మెల్యే చొరవతో 28 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.కావున మంత్రి చొరవ తీసుకొని సిపిఎల్ ప్రహరి గోడకి ఆనుకొని ఉన్న 832 మీటర్ల నాలా పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.పటేల్ నగర్ చౌరస్తా నుండి ఎస్టిపి వరకు కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన నాలా పూర్తిగా దెబ్బతిన్నది. నూతన నాలా పనులకు,పటేల్ నగర్ చౌరస్తాలో నూతన జంక్షన్ ఏర్పాటు కొరకు నిధులను విడుదల చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, షేక్ రఫిక్,అజార్, పాషా బాయ్,రాజ్ కుమార్,రాజేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్టాపన, 13 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహావిష్కరణ మహోత్సవం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఆదివారం రోజున సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్టాపన పూజలు ప్రారంభం
తేదీ:4-08-2025 సోమవారము ఉదయం సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్టాపన11-35 నిమిషములకు అభిజిత్ లగ్న సుముహూర్తమున నిర్వహించబడునుతేదీ:5-08-2025 మంగళవారం రోజున ఉదయం 09.05 నిమిషములకు అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ ఆవిష్కరణ,తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుంది.
గమనిక:తేదీ 5-08-2025 మంగళవారం రోజున అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి భక్తులు అధిక సంఖ్యలోపాలుపంచుకొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆహ్వానం పలుకుతున్నాము.

## బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు




**ప్రజావినికిడి, (అచ్చంపేట):** ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధి కోసం,జరుగుతున్న దోపిడీకి నిరసనగా అచ్చంపేట మండలం నుంచి ఉమామహేశ్వరం వరకు నిర్వహించబోయే పాదయాత్రలో పాల్గొనబోయిన బీజేపీ నాయకులను పోలీసులు ఉదయాన్నే ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని నాయకులు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానపరచడమే. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అరెస్టులను ఉపసంహరించుకుని పాదయాత్రకు అనుమతించాలి.లేదంటే బీజేపీ ఉద్యమ కార్యాచరణ చేపడుతుంది అని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణయ్య,బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకి,బీజేపీ అచ్చంపేట టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి,బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అఖిల్ రెడ్డి,బిజెపి నాయకులు కార్తీక్ రెడ్డి, చందులాల్ ,శివ చంద్ర,అమర్,చైతన్య చారి ముందస్తు అరెస్టు చేసారు.

# 7 వార్డులు కలిగి ఉన్న జానంపేట ఇంతకు షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనిదేనా

### అని ప్రశ్నిస్తున్న జానంపేట ప్రజలు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలోని జానంపేట అని చెప్పగానే అదొక చులకన స్వభావం అక్కడ నివసిస్తున్న ప్రజలన్నా కూడా చులకన కేవలం ఎలక్షన్ల సమయంలో మాత్రమే గుర్తుకొచ్చే జానంపేట వార్డులలో ఒక పార్కు స్థలాన్ని,సరైన అంగన్వాడి పాఠశాల కానీ,లైబ్రరీ,పబ్లిక్ టాయిలెట్లు,కనీస పారిశుధ్య పనులుకు కూడా నోచుకోని జానంపేట కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే హంగామా చేసి వెళ్లిపోవడం షాద్ నగర్ మున్సిపల్ అధికారులకు అదేవిధంగా సిబ్బందికి అలవాటుగా మారిందని,రోడ్డు మధ్యలో విద్యుస్తంభాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని గతంలో కూడా విద్యుత్ కార్యాలయ ఏఈ కి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది అలాగే జానంపేట గాంధీ చౌక్ పక్కనగల ప్రభుత్వ స్థలంలో ఓపెన్ జిమ్ అలాగే పార్కును ఏర్పాటు చేస్తామని,కౌన్సిల్ సమావేశంలో ఈ యొక్క జానంపేట పార్కు స్థలంపై చర్చించి బడ్జెట్ కేటాయించి టెండర్లను ఆన్లైన్లో పొందుపరుస్తామని హామీ ఇచ్చినట్టే ఇచ్చి కాలయాపన చేస్తున్నారు.కానీ జానంపేట ప్రజలు మాత్రం గత 12 సంవత్సరాలుగా మున్సిపాలిటీ విధించే పన్నును,నల్ల బిల్లులను,తూచా తప్పకుండా కడుతూ,తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న జానంపేట ప్రజలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్న మున్సిపల్ అని ప్రకటన ద్వారా తెలియజేసిన బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ తన ఆవేదనను వ్యక్తం పరిచారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వవలసిందే..

### కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్..

### 10 శాతం ముస్లింల రిజర్వేషన్ తొలగించాల్సిందే.. ధర్నా చౌక్ కార్యక్రమంలో బిజెపి నేత అందె బాబయ్య..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య హాజరైనారు.ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి సమస్యలను నేరుగా సేకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### కాలనీలలో విద్యుత్ సమస్యలపై ప్రధానంగా దృష్టి.. మున్సిపాలిటీలోని 6,7,8,9 వార్డులలో పర్యటన..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోని 6,7,8,9 వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఆయన ఆయా వార్డుల్లో అవసరమున్న ట్రాన్స్ ఫార్మర్ లు,విద్యుత్ స్తంభాలు,వైర్లు వంటివి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ఆయా వార్డులలో విద్యుత్తు లో వోల్టేజి సమస్యలు తీవ్రంగా ఉండడం,స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు అవసరం మేరకు లేకపోవడం,కాలం చెల్లిన కరెంటు వైర్ల కారణంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆయా వార్డుల్లో పర్యటించిన ఆయన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,రఘు,చెంది తిరుపతిరెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీని అద్దంలా మారుద్దాం..**

షాద్ నగర్ మున్సిపాలిటీ అద్దంలా అందంగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు.వార్డుల పర్యటన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,గత పాలకుల వైఫల్యం కారణంగా వార్డుల వారీగా ఎన్నో సమస్యలు ఉత్పన్నం అయ్యాయని పేర్కొన్నారు.వార్డుల వారీగా తిరుగుతూ సమస్యలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన వివరించారు.వార్డులలో విద్యుత్, తాగునీరు,రహదారులు,కాలువల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరిస్తారని ఆయన వివరించారు.ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల పరిష్కారం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలో గ్రామీణ ప్రాంతాలలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయడం లేదని, అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఇ శ్యాంసుందర్ రెడ్డి,ఏడి సత్యనారాయణ,పట్టణ ఏఈ వినోద్ కుమార్,రూరల్ ఏఈ షణ్ముఖ రెడ్డి,పార్టీ శ్రేణులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.





# ఇందిరా పార్క్ వద్ద బీసీ మహా ధర్నా..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ మహాధర్నా..ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో పాల్గొని బీసీ జాబితాలో ఉన్న రజకుల సమస్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వివరించడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఓట్లు దండుకోవడం కోసం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత10 శాతం ముస్లిం మతం వాళ్లకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి రిజర్వేషన్ అమలు చేయడం చేతకాక కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని తప్పుడు గోబెల్ ప్రచారం చేస్తూ బీసీలను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా శనివారం రోజు ఈ యొక్క మహా ధర్నా కార్యక్రమంలో బిసి నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ముస్లిం రిజర్వేషన్లతో సంబంధం లేకుండా బీసీలకు ఇవ్వాల్సిన రిజర్వేషన్ల నుండి ముస్లింను తీసివేసి అమలు చేయాలని కాలయాపన చేయకుండా సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు.



# నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**సదస్సుకు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి**

**న్యాయ విజ్ఞాన సదస్సులో బాల్యవివాహాలపై, ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం**

**సదస్సులో పాల్గొన్న న్యాయవాదభార అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి**

**సదస్సులో పాల్గొన్న నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్..**






**ప్రజావినికిడి, (నందిగామ):**బాల్యవివాహాలు సమాజంలో మాయని మచ్చగా తయారయ్యాయని, వీటిని న్యాయపరంగా కచ్చితంగా రూపుమాపాల్సిందేనని న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండు బాబు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్ లతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన స్వాతి రెడ్డి మరియు కొత్త రవిలు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించాల్సిన అవసరం మన అందరి పైన ఉందంటూ, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, చట్ట ప్రకారం నిర్దేశించిన మగవారికి 21, ఆడవారికి 18,సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని, వయస్సు నిండిన వారైతే మానసిక పరిపక్వత ఉంటుందని, లేదంటే చిన్నతనంలో వివాహాలు చేయడం వలన వారి కాపురాల్లో మనస్పర్థలు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చట్టం ప్రతిపాదించిన వయస్సు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలిపారు. బాల్యవివాహాలు సమాజంలో ఒక మాయని మచ్చగా తయారయ్యాయని, బాల్య వివాహాలు కొన్ని కొన్ని సందర్భాలలో కేసులుగా మారతాయని, అభివృద్ధి దిశగా పయనిస్తున్న మన దేశంలో అందరూ చట్టాలను గౌరవించాలని, ఒకవేళ బాల్యవివాహాలు చేపడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాలలో బాల్యవివాహాలపై ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచే విధంగా అందరూ సహకారం మరియు ప్రోత్సాహం అందించాలని, బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను అందరికీ వివరించాలని,బాల్య వివాహాలు చట్టవిరుద్ధం అని అందరికీ తెలియజేశారు.చట్ట విరుద్ధమైన పనులు చేయడం ద్వారా లేనిపోని కేసులలో ఇరుక్కొని ఇబ్బంది పడతారని, అందుకే చట్టవిరుద్ధమైన పనులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ మాట్లాడుతూ నందిగామ మండల కేంద్రంలో ఈ మధ్యనే 45 ఏండ్ల ఒక వ్యక్తితో, 13 సంవత్సరాల అమ్మాయికి బాల్య వివాహం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకున్నామని ఎవరు బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని, ఎవరు చట్టాలకు అతీతం కాదని, బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులతోపాటు ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహాలను రూపుమాపాల్సిన బాధ్యత సమాజంతో పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుందని, ఎవరైనా బాల్య వివాహాలు జరిపిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని, సమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని అందరినీ కోరారు. న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన న్యావల బాల అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్ రావు ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డిలు ప్రసంగిస్తూ బాల్య వివాహాలను రూపుమాపి, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని, బాల్య వివాహాల వలన ఎన్నో కుటుంబాలు నష్టాల పాలవుతున్నాయని, పూర్తి మానసిక పరిపక్వత సాధించిన తర్వాత వివాహాలు చేస్తే, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు ఆ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే మానసిక పరిపకత ఉంటుందని, చిన్నతనంలో వివాహాలు చేస్తే మానసిక పరిపక్వత లేని కారణంగా కుటుంబాల్లో తరచు గొడవలు జరిగే ప్రమాదం ఉంటుందని, శారీరక ఎదుగుదల కూడా లేక శారీరకంగా కూడా చాలా నష్టపోతారని, చిన్నతనంలోనే పిల్లలు పుట్టడం వలన ఎన్నో సమస్యలని ఎదుర్కోవాల్సి వస్తుందని, అందుకే చట్టం నిర్దేశించిన వయస్సు ఆధారంగానే పెళ్లిళ్లు చేసి అందరూ సంతోషంగా ఉండాలని కోరారు.మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్యవివాహల న్యాయవిజ్ఞాన సదస్సుకు న్యాయవాదులు పి. కృష్ణా రెడ్డి,కే.మనోహర్ రెడ్డి,ఇ.నర్సిములు,ఎండీ. రహీముద్దీన్, బి.రమేష్, మణికంఠ, శ్రీనివాస్ మూర్తి,కే.శ్రీకాంత్ తదితరులతోపాటు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ కంటే గొప్పోళ్ళు మున్సిపాలిటీ కార్మికులు..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**166 మంది మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం. కార్మికులకు దసరా బోనస్ గా 2500 ప్రకటించిన ఎమ్మెల్యే శంకర్**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణ సుందరీకరణ కోసం అహర్నిశలు కష్టించే కార్మికులు అమ్మ కంటే గొప్పోళ్ళని,వారి కష్టాన్ని,కృషిని గుర్తించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.వన మహోత్సవంలో భాగంగా 100 రోజుల కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ అధికారులు శనివారం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కార్మికులకు దుస్తులు, సరిపడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,మున్సిపల్ సుందరీకరణ లో కార్మికులు ఒకరోజు పని చేయకపోయినా పరిశుభ్రత అస్తవ్యస్తంగా ఉంటుందని,నిరంతరం కార్మికులు పనిచేస్తూనే ఉంటారని ఇలాంటి వారికి శిరస్సు వంచి నమస్కరించాలని ఆయన కొనియాడారు.కార్మికులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**దసరా బోనస్ గా ఒక్కొక్క కార్మికుడికి 2500.**

రాబోయే దసరా సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు పండుగ బోనస్ గా 2500 లను తన సొంత నిధుల నుంచి అందజేయనున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కార్మిక విభాగాల్లో 100% పనిచేసినా కార్మికులలో డిపార్ట్మెంట్ కు ఇద్దరి చొప్పున 5వేల రూపాయలను అందజేసి,గాంధీ బి బి.అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ,పట్టణ సుందరీకరణకు కార్మికులు కృషి చేస్తున్నారని,మరి అవసరాలకు అనుగుణంగా దుస్తులను,సభ్యులను చెప్పులను అందజేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 166 మంది కార్మికులకు ఈ దుస్తులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూరు బస్వం, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, రఘు,దంగు శీను,ఇబ్రహీం, యువనేత అందె మోహన్, మునావర్,ఖదీర్ మున్సిపల్ కార్యాలయ అధికారులు,సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు.

# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు..

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ,ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు.ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు,పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుందని తెలిపారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు.

ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశ దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని కనీస వసతులు కూడా లేవని అన్నారు.వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్దిదారులకు కేటాయించబోతున్నామని తెలిపారు.

భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.



# రామేశ్వరం దేవాలయానికి వాటర్ ట్యాంకర్ బహుకరణ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం రామేశ్వరం దేవాలయంలో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకి నీటి వసతి కోసం వాటర్ ట్యాంకర్ నిఉమ్మడి బాలానగర్ మండల జడ్పీటీసీ షాద్ నగర్ సాయి రాజా కన్వెన్షన్ హాల్ యజమాని మంచిరేవుల సాయికృష్ణ లయన్స్ క్లబ్ షాద్ నగర్ వారి ఆధ్వర్యంలో బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్, పిడిజీ జీ రఘు,రిటైర్డ్ ఎంపీడీవో శరత్ చంద్రబాబు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంచంద్రయ్య డిసి,జి. నారాయణ,ఎం.మురళి,అశోక్, రమేష్,బీజేపీ నాయకులు అందె బాబయ్య,మనోహర్ రెడ్డి అర్ సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోటర్ మోటిఫ్ ఎనాలిసిస్ అఫ్ జి ఎన్ ఆర్ హెచ్ 1 ఇన్ బోనీ ఫిషెస్" అనే అంశం పై రాసిన పరిశోధనా గ్రంథం..

**పరిశోధన గ్రంథాన్ని హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించిన దూస్కల్ గ్రామస్థుడు సంగెం ప్రభాకర్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామానికి చెందిన సంగెం బుచ్చయ్య కుమారుడు సంగెం ప్రభాకర్ సెంట్రల్ యూనివర్సిటీ అఫ్ హైద్రాబాద్ లో (పీహెచ్ డి)పరిశోధనలో భాగంగా "ప్రమోటర్ మోటిఫ్ ఎనాలిసిస్ అఫ్ జి ఎన్ ఆర్ హెచ్ 1 ఇన్ బోనీ ఫిషెస్" అనే అంశం పై రాసిన పరిశోధనా గ్రంధాన్ని హైద్రాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించడం జరిగింది.ఈ పరిశోధన విజ్ఞాన శాస్త్ర రంగానికి ఎంతో ఉపయోగపడుతుందని యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందించారు. ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చి ఒక ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైద్రాబాద్ కేంద్రియ విశ్వ విద్యాలయంలో తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించడం తన తల్లిదండ్రులకు,గ్రామానికి ఎంతో గర్వకారణం.ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ చరిత్ర, ఉద్యమం,కళలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఎ, డిప్యూటీ తహశీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర,ఉద్యమం, కళలు సాహిత్యం ఐదవ ఎడిషన్‌ను మంత్రి ఆవిష్కరించారు. పుస్తక రచయిత నవీన్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మూస పద్ధతిని వదిలి సరికొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు.

# శ్రావణమాస ఎగ్జిబిషన్

## సేల్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**శనివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ బి.డి రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన %వా%3 ఈవెంట్స్ వారు ఏర్పాటు చేసిన శ్రావణమాస ఎగ్జిబిషన్ సేల్ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో %వా%3 ఈవెంట్స్ సభ్యులు సబితా రెడ్డి,శ్రీలత, స్వప్న,మహిళా నాయకురాలు పద్మ రెడ్డి,కవిత రెడ్డి,గీత రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో వివిధ క్యాడర్ లకు సంబంధించి పదోన్నతుల్లో అవకతవకలు అక్రమాలు,అవినీతి జరిగినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమైనది.

**ప్రజావినికిడి,(హైదరాబాద్):ఆగస్టు 02,**

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో వివిధ క్యాడర్ లకు సంబందించి పదోన్నతుల్లో అవకతవకలు అదేవిధంగా అక్రమాలు,అవినీతి జరిగినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమైనది. ఈ సంవత్సరము ఆగస్ట -2025 తో ప్యానల్ ఇయర్ ముగుస్తున్నందున చాలా కాలము నుండి వివిధ క్యాడర్ ఉద్యోగులు పదోన్నతుల కొరకు వేచి చూస్తున్న సందర్భములో ఉద్యోగుల కోరిక మేరకు గౌరవ వైద్య,ఆరోగ్య శాఖామాత్యులు, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్యామిలీ వెల్ఫేర్ కమీషన్

డైరెక్టర్ అలాగే అధికారులు స్పందించి సీనియారిటీ జాబిలా ప్రకారము ప్రస్తుతము ఉన్న ఖాళీలకు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పూర్తిగా పారదర్శకంగా ఎలాంటి అవినీతి అక్రమాలు, అవకతవకలు జరగకుండా నిబందనల మేరకు వివిద క్యాడర్ ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడం జరిగింది.

(గుర్తింపు లేని సంఘం నాయకులు,సభ్యులు తమ స్వార్థం కోసం పాలసీ మీద అవగాహన లేక పూర్తిగా వైద్య ఆరోగ్య వ్యవస్థ అధికారులపై అవినీతి అక్రమాలకు పాల్పడి నట్లు నిరాధారమైన అవాస్తవ ఆరోపనలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఆరోపనలు చేసిన ఉద్యోగులు గత పదోన్నతి కౌన్సెలింగ్ తో ఇంటి దగ్గరే పని చేసే స్థానాలు వుండాలని పదోన్నతులు తిరస్కరించడము జరిగింది.ప్రస్తుతము అదే విధానంతో తమ స్వార్థం కోసం



పదోన్నతుల ప్రక్రియను తప్పుబడుతు చేసిన ఆరోపణలు ప్రభుత్వ నిబందనలకు పూర్తిగా విరుద్దము. ఈ వెబ్-కౌన్సెలింగ్ లో వివిద క్యాడర్లకు చెందిన ఉద్యోగులు జూలై -31 న పదవి విరణమా చేయుచున్న సందర్భములో ఈ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు పొంది పదవి విరమణ చేసినారు. గుర్తింపు లేని సంఘం తమ సభ్యుల వ్యక్తిగత సమస్యలపైన పరిష్కారము కోసం యాజమాన్యముతో సంప్రదించవచ్చు కానీ పాలసీ విధానాలపైన వివిద క్యాడర్ల యొక్క సాయూహక ఉద్యోగులకు నిబంధనల మేరకు విశాలమైన ప్రయోజనాలు పొందుతున్న సందర్భములో పాలసీ విధానంపైన పిర్యాదు చేసే అర్హత నిబందనల ప్రకారము " గుర్తింపు" లేని సంఘానికి వర్తించదు.

వైద్య ఆరోగ్య శాఖతో వివిద క్యాడర్లకు చెందిన ఉద్యోగులు పూర్తిగా పారదర్శకంగా ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పదోన్నతులు పొందినారు. ఈ ప్రక్రియను వ్యతారేఖస్తూ ప్రభుత్వ నిబందనలను విరుద్ధంగా ప్రకటనలు చేసిన ఉద్యోగులపైన, శాఖాపరమైన కఠిన చర్చిలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఆండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్-3194 డిమాండ్ చేస్తుంది. లేని ఎడల న్యాయ పరమైన చర్యలు తీసుకొనుటలో అనుమతించవలసినదిగా విజ్ఞికి చేయుచున్నాము.

ఇలాంటి అవగాహన లేని సంఘం నాయకుల ప్రకటనల వలన పదోన్నతి అవకాశము వున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని

(బొందుగుల వెంకటేశ్వర రెడ్డి) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి) పబ్లిక్ హెల్ట్ ఆండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ - 3194 సిఐ ఎన్ టియు సిఅనుబం ధ సంస్థ-7852 9951095728 వారు తెలియజేసారు .

# ఏ మాత్రం ఎక్కువైనా ఆరోగ్యం గుల్ల...

**ఆగస్టు2ప్రజావినికిడి,**

మండలంలో ఔషధాల వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. కొందరు వైద్యులను సంప్రదించకుండానే సొంతంగా మాత్రాలను కొనుగోలు చేసి ఇష్టారాజ్యంగా వాడుతున్నారు. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు కనిపించిన రక్తపోటు మధుమేహానికి పరీక్షలు చేయించుకోకుండానే అడ్డగోలుగా ఔషధాలు వినియోగిస్తున్నారు. ఈ కారణాలు భవిష్యత్తులో ఆరోగ్యం పై తీవ్ర దుష్ట ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



### మద్యానికి దూరంగా ఉండాలి

ఔషధాలు వాడే రోజుల్లో మద్యానికి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు సాత్విక ఆహారం భుజించాలి మద్యం తాగి మాత్రలు తీసుకుంటే వ్యాధిని నయం చేయడానికి అవి పని చేయవు పైగా ఆ వ్యసనం మరిన్ని ఆరోగ్యం సమస్యలను సృష్టిస్తుంది. కొందరైతే వేగంగా మత్తు కలిగించే మాత్రలను ఔషధ విక్రయ కేంద్రాల్లో తెచ్చుకొని స్వీకరిస్తున్నారు. వైద్యులు సిఫారసూ చేస్తేనే మత్తు మాత్రలను ఇవ్వాలని ఔషధ విక్రయ కేంద్రాల యజమానులకు నిపుణులు సూచిస్తున్నారు.

### చిన్న జబ్బు పెద్ద ముప్పు

కొందరు చిన్న పాటి ఒంటి నొప్పులు జలుబు దగ్గు జ్వరం వంటి లక్షణాలు ఉన్న మందుల దుకాణాలను ఆశ్రమిస్తున్నారు. స్వల్ప ఆరోగ్యంతో బాధపడేవారు తరచూ ఔషధాలు తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా కాలేయం మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదము%శీ%టుందని చెబుతున్నారు. స్వల్పంగా జ్వరం వచ్చినా నొప్పులతో బాధపడినా వైద్యులను సంప్రదించి వారి సిఫారసుతోనే మాత్రలు వేసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు.

### ఆహారం నీళ్లు..

మాత్రలు వేసుకునేవారు ఆహారం నీళ్లు తీసుకునే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రక్తపోటు ఉన్నవారు మాత్రలు వేసుకునేటప్పుడు నీరు తగినంతగా త్రాగాలి లేకుంటే మూత్రపిండాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి అధిక రక్తపోటు బాధితులకు నీరు శరీరంలోని ఆయా వ్యవస్థలను నియంత్రించే ఔషధాల పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు మాత్రలు వేసుకునే వేళ పోషకాహారం తీసుకోవాలి దీనివల్ల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు తలెత్తదు..

### అనవసరంగా తీసుకోవద్దు

**అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పుష్పలత**

అనవసరంగా మందు బిల్లలు తీసుకోవడం తగదు సొంత నిర్ణయంతో ఔషధాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి వైద్యుల సిఫారస్ మేరకు వారు సూచించిన మోతాదులోనే మాత్రలు వేసుకోవాలి సొంత వైద్యం ఎప్పటికైనా ముప్పే అని ప్రతి ఒక్కరు గుర్తించాలి.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

**కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు**

**నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రే-టెడ్ భవనాలు**

**గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు**

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి**



హైదరాబాద్,**ఆగస్టు2ప్రజావినికిడి,**ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.


--------------------

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**నర్సంపేట/ఆగస్టు2ప్రజావినికిడి,**తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సంపేట -4 అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లభారతి తల్లులకు శనివారం అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సమావేశానికి సెక్టార్ సూపర్వైజర్ . రమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ఇచ్చే పాలను ముర్రు పాలు అంటారని, ముర్రు పాలు త్రాగించడం ద్వారా నిరోధక శక్తి బిడ్డకు పుట్టిన వెంటనే అందుతుందని తెలిపారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డల ఆప్యాయత పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన బిడ్డను చేసిన వారు అవుతారని, బిడ్డకు ఆరు నెలలు పూర్తి అయ్యేంతవరకు ఎలాంటి పోత పాలు కానీ,సీసా పాలు కానీ ఇవ్వవద్దని తెలిపారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతాన్ని బిడ్డకు తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, అంగన్వాడీ టీచర్ గౌసియా, ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు భాగ్య, ఆర్ పి రజిత,ఆశ కార్యకర్త రమ, తల్లులు మౌనిక,సువార్త,అనూష,శ్రీలేఖ, అనిత,జ్యోతి, సుమలత,నాగజ్యోతి, సౌమ్య, వజ్రమ్మ, శోభ,రాజా తల్లులు పాల్గొన్నారు

# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ






అమరావతి, **ఆగస్టు2ప్రజావినికిడి,** అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు. మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు-డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

----------

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

**వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ**

వారణాసి,**ఆగస్టు2ప్రజావినికిడి,**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు



**బెంగళూరుఆగస్టు2ప్రజావినికిడి,**ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# ఎదురుదాడితో...అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది.



ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్


**● డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఎఐ దిమ్మతిరిగే సమాధనం**

**● భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**



**న్యూయార్క్,ఆగస్ట్2:** ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతు న్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసి ందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమి క్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొం ది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందు తున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశ ముం దన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోన న్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

# ఒబిసిలకు దామాషా కోటా ఎప్పుడో



ప్రజల భాగస్వామ్యం కాకుండా, ప్రజల కోసం కొంత మందితో ఏర్పడే ప్రభుత్వం కొందరిని పాలకులుగా, ఇతరులను పాలితులుగా తయారు చేయడం ఖాయం. ప్రజాస్వామ్య ప్రయోజనం దృష్ట్యా ఈ పరిణామానికి స్వస్తి చెప్పాలి. నిర్దిష్టంగా చెప్పాలంటే ప్రజలు కేవలం ఓటర్లుగానే ఉండిపోరాదు. శాసన కర్తలు కావాలి. లేని పక్షంలో శాసన కర్తలు అయిన వారు ఓటర్లకు యజమానులవుతారు' బాబా సాహెబ్ అంబేద్కర్ 1919లో సౌత్ బరో కమిటీ ముందు వెలిబుచ్చిన అభిప్రాయమిది. భారతదేశంలో ఎన్నికల సంస్కరణలకు సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంచే నియమించిన కమిటీ సౌత్ బరో. ఆ కమిటీ ఎన్నికల నిర్వహణ, నియోజక వర్గాల ఏర్పాటు, ఓటర్ల అర్హత లాంటి అనేక అంశాలను పరిశీలించి నిర్ణయాలు చేయడానికి ఉద్దేశించింది.ఈ కమిటీ ముందు అనేక సంఘాలు, సంస్థలు, వ్యక్తులు హాజరై తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అందులో భాగంగానే డాక్టర్ భీం రావు అంబేద్కర్ సుదీర్ఘమైన నివేదికను అందించారు. అప్పుడు ఆయన వయస్సు కేవలం 28 సంవత్సరాలు. అమెరికాలో తన చదువు ముగించుకొని వచ్చిన వెంటనే ఆయన హాజరైన మొట్టమొదటి కార్యక్రమం కూడా. అంతేకాకుండా, అప్పటి వరకు ఓటు హక్కు గురించి మాత్రమే చర్చ జరుగుతున్నది. అది కూడా ఉన్నత వర్గాలు ప్రత్యేకించి ఉన్నత హోదా, ఉన్నత ఆదాయ వర్గాలు మాత్రమే పాల్గొనేలా నిర్ణయాలు జరిగాయి. అయితే బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటర్ల అర్హతపై కూడా చాలా స్పష్టమైన అభిప్రాయం చెప్పారు. కేవలం ఆదాయ వర్గాలు, హోదాలు కలిగిన వాళ్లకు మాత్రమే కాకుండా సార్వత్రిక ఓటు హక్కు ఉండాలని వాదించారు. దానితో పాటు, ఎన్నికల్లో పోటీ విషయంలో కూడా అన్ని వర్గాలకు అవకాశం కల్పించే విధంగా చర్యలు ఉండాలని కమిటీ ముందు వాదించారు.

# తెలుగు రాష్ట్రాలకు తీరని ఆశాభంగం

దేశంలో 2026 తరువాత నిర్వహించే మొదటి జనాభా లెక్కల ప్రకారం తదుపరి నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టం 2014లో ఇచ్చిన హామీల మేరకు తమ అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని నిరీక్షిస్తున్నాయి. అయితే ఈ పరిస్థితిలో ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ రెండు తెలుగు రాష్ట్రాల ఆశలపై నీళ్లుజల్లింది. 2014 చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 225కు పెరుగుతాయి. అలాగే తెలంగాణలో 119 నుంచి 153 కు పెరుగుతాయి. అయితే ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ 20202021లో కరోనా మహమ్మారి విజృంభణతో పాటు మరికొన్ని కారణాల వల్ల ప్రారంభం కాలేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను అనేక సార్లు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చింది. రెండు రాష్ట్రాల విభజన తరువాత నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని (%ంశీశ్రీజవ వఱఅర్‌అఅస్త్ర జూతీశీఎశ్రీవఎం%) కేంద్ర హోం మంత్రిత్వశాఖ నిర్వహించిన సమావేశాల్లోను, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యాన జరిగిన దక్షిణ జోన్ కౌన్సిల్ సమావేశాల్లోనూ ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించింది. చట్టంలోని సెక్షన్ 26 కింద రెండు తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు వీలవుతుందని గుర్తు చేస్తూ అప్పటి తెలంగాణ చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ 2016 జూన్‌లో కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషికి లేఖ రాశారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా 2014 జూన్ 2 నుంచి ఆవిర్భవించింది.తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119 నుంచి 153 కి పెంచేందుకు వీలుందని ఈ విషయాన్ని వీలైనంత త్వరగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలని రాజీవ్ శర్మ కేంద్ర హోం మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. రెండు రాష్ట్రాల విభజన సమయంలో తెలంగాణ లోని ఖమ్మం జిల్లాకు చెందిన కొన్ని మండలాలు పొరుగునున్న



ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయిన ప్రభావంపై తెలంగాణ మాజీ ఎన్నికల చీఫ్ కమిషనర్ రజత్ కుమార్ కూడా మాట్లాడారు. తరలిపోయిన వాటిలో మూడు నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు అయినట్టు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్లు తిరిగి సర్దుబాటు చేయాల్సిందిగా కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి సుప్రీం కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.జమ్మూకశ్మీర్‌లో జరిగిన ప్రక్రియను ఈ సందర్భంగా ఉదహరించారు. దీనిపై గత వారం సుప్రీం కోర్టు తీర్పువెలువరించింది. 2026 నుంచి ప్రారంభం అవుతాయని భావిస్తున్న జనాభా లెక్కలు పూర్తయి నోటిఫికేషన్ వెలువడిన వరకు నియోజకవర్గాల పునర్విభజన సంగతే ప్రస్తావించవద్దని తీర్పులో స్పష్టం చేసింది. ఇందులో ఉపశమనం కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమవుతుందని పేర్కొంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల రూపకల్పనకు సంబంధించిన ఆర్టికల్ 170 కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించదని పేర్కొంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఓటర్ల పట్ల వివక్ష చూపడం లేదని, కేంద్ర పాలిత ప్రాంతం జమ్ముకశ్మీర్ ఒక ప్రత్యేకమైన రాజ్యాంగ, చట్టబద్ధమైన పాలనలో ఉన్నందున అక్కడ నియోజకవర్గాలను పునర్విభజించినట్టు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఓటర్ల న్యాయమైన అంచనాలను దెబ్బతీసేలా వ్యవహరించలేదని వివరించింది.ఆర్టికల్ 170లో పేర్కొన్న నిర్దిష్ట రాజ్యాంగం గురించి జస్టిస్ సూర్యకాంత వివరించారు. 2026లో జనాభా గణన ప్రక్రియ పూర్తయ్యేవరకు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేయరాదని రాజ్యాంగం నిర్దేశించినట్టు ఉదహరించారు.

# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

**● లేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం ● విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్**



టీమ్ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు."వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం"" మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కొపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్‌గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు"కెరీర్‌లోపై సీరియస్‌గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్‌లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్‌లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్‌షిప్ కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు.అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్ తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్‌తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.

# 2025 ఆసియా కప్‌లో బుమ్రా ఆడటం కష్టమే




భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేదు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు.వర్క్‌లోడ్ కింద జస్ప్రిత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

# సత్తాచాటిన భారత బౌలర్లు



**- ఇంగ్లాండ్ 247 ఆలౌట్**


ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ధ సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# సచిన్ రికార్డును బద్ధలు కొట్టిన జో రూట్



ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు.ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది.

# కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్




ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి.. అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు.ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.



# సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు.సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి.ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారతీయ బౌలర్లలో సిరాజ్ 19వవాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, 49 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్‌దీప్ సింగ్ క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆటలో జట్టును ముందుకు నడిపించే భారీ బాధ్యత ఇప్పుడు యశస్వి జైస్వాల్‌పై ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.



# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రజినీ 'కూలీ' ట్రైలర్.. మాస్ తో వేరే లెవెల్!

గత ఏడాది వేట్టయాన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రజినీ.. కూలీ మూవీతో ఇప్పుడు రానున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామాలో రజినీకాంత్ దేవా రోల్ లో కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కథతో తెరకెక్కుతున్న ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆగస్టు 14వ తేదీ వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున విడుదల చేయనున్నారు. సినిమాలో అగ్రతారలంతా సందడి చేయనున్నారు. రజినీతో పాటు అన్ని ఇండస్ట్రీస్ కు చెందిన ప్రముఖ నటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో చిందులేయనున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. శ్రుతి హాసన్, ఉపేంద్ర, కిషోర్ కుమార్, రెబా మోనికా జాన్, సత్యరాజ్, సాబిన్ సాహిర్, మహేంద్రన్, మోనిషా బ్లెస్సీ వంటి పలువురు నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న కూలీ మూవీ.. సెన్సార్ బోర్డు అధికారుల నుంచి %ూ% సర్టిఫికెట్ అందుకుంది. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్




రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా పక్కాగా హిట్ అవుతుందని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ దూసుకుపోతూ.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. ఒకడు పుట్టగా.. ఎవడి చేతిలో చావాలనేది తలపై రాసి పెట్టి ఉంటది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత శ్రుతి హాసన్, నాగార్జున, సాబిన్ సాహిర్, సత్యరాజ్ ను మేకర్స్ పరిచయం చేశారు. అప్పుడు తన మార్క్ నవ్వుతో రజినీ పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత క్రేజీ డైలాగ్స్ తో అదరగొట్టారు సూపర్ స్టార్.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్.. సామ్ క్రేజీ లుక్

స్టార్ హీరోయిన్ సమంత గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే అమ్మడు.. తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు షేర్ చేసుకుంటూ ఉంటారు. తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటారు. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ సామ్ సందడి వేరే లెవెల్ అనే చెప్పాలి. అదే సమయంలో ఆమె ఎక్కడ కనిపించినా.. అందుకు సంబంధించిన వీడియోస్ ఎప్పుడూ నెట్టింట ట్రెండ్ అవుతూనే ఉంటాయి. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతుంటాయి. ఫ్యాన్స్ ను ఆకర్షిస్తూ అలరిస్తుంటాయి. ఇప్పుడు మరో వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ముంబైలోని బాంద్రా ఏరియాలో సామ్ కనిపించిన విజువల్స్ వైరల్ అవుతున్నాయి. చేతిలో కాపర్ బాటిల్, ఒక ఫైల్ తో హడావుడిగా కనిపించారు సామ్. ఆ తర్వాత వెంటనే కారు ఎక్కి వెళ్లిపోయారు. ఆ సమయంలో బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్ లో ఉన్న సమంత.. హెయిర్ లీవ్ చేసి క్రేజీ లుక్ లో ఉన్నారు. దీంతో మేడమ్ సూపర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. కిర్రాక్ లుక్ సామ్ అంటూ నెటిజన్లు కొనియాడుతున్నారు. వింటేజ్ సామ్ ఈజ్ బ్యాక్ అంటూ కొందరు అభిమానులు సందడి చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు సమంత.. పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా నిర్మాతగా డెబ్యూ మూవీ శుభంతో సందడి చేశారు. ఫస్ట్ మూవీతో పాస్ అయిన ఆమె.. సినిమాలో క్యామియో రోల్ లో కనిపించి మెప్పించారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నన్ను వాళ్ళు నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ చేసారు




అక్కినేని అందగాడు ఏఎన్నార్ కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసినదే. అక్కినేని జాతీయ అవార్డులను ప్రతియేటా దేశంలోని ప్రతిభావంతులకు అందజేస్తున్నారు. ఇప్పటికే పలువురు బాలీవుడ్ తారలు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఏఎన్నార్ చివరి చిత్రం %-%మనం%-%లో ఆయన నటన ఎప్పటికీ హృదయాలలో నిలిచిపోయింది. కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన లెజెండరీ నటుడు ఏఎన్నార్ వారసత్వాన్ని నిలబెడుతూ, కింగ్ నాగార్జున పరిశ్రమ అగ్ర నటుడిగా, నిర్మాతగా చక్రం తిప్పుతున్నారు. అయితే దిగ్గజ నటులు ఏఎన్నార్, నాగార్జున అండదండలు తనకు ఉన్నా కానీ, సుమంత్ కెరీర్ పరంగా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అక్కినేని ఫ్యామిలీ నుంచి నటవారసుడిగా ప్రవేశించినా ఆశించిన స్థాయి దక్కలేదు. ఇదిలా ఉంటే అతడు కంబ్యాక్ కోసం ఇప్పటికీ సిన్సియర్‌గా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇటీవలే %-%అనగనగ%-% అనే చిత్రంలో సుమంత్ నటించాడు. ఈ మూవీ అతడికి నటుడిగా మంచి పేరును తెచ్చిపెట్టింది. ఇక ఇదే హుషారులో అతడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. తాజా ఇంటర్వ్యూలో సుమంత్ ఇరుగు పొరుగు భాషల్లో అవకాశాల గురించి కూడా ప్రస్తావించాడు. అయితే తాను బాలీవుడ్ లో ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ అయ్యానని సుమంత్ నిజాయితీగా చెప్పారు. నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చానని అయినా తిరస్కరణకు గురయ్యానని అన్నాడు. హిందీ భాషపై పట్టు లేకపోవడం వల్లనే రిజెక్ట్ అయ్యానని భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే సినీనేపథ్యం ఉండటం వల్ల తేలిగ్గా అవకాశాలు దక్కించుకుంటాము కానీ, అవన్నీ ఒక దశ వరకే. ఆ తర్వాత నటులుగా నిరూపించుకోవాల్సి ఉంటుందని సుమంత్ అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613